క్లుప్తంగా

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా రహమాన్

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఇన్‌చార్జ్ వైస్ ప్రిన్సిపాల్‌గా, జనగామ పీజీ సెంటర్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా ఆర్ట్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రహమాన్ నియమితులయ్యారు. ఈమేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం గురువారం ఉత్తర్వులు జారీచేశారు.

ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా తౌటం జయప్రకాశ్



హన్మకొండ: ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ కార్యాలయం నాన్ ఆపరేషన్ విభాగం అధ్యక్షుడిగా తౌటం జయప్రకాశ్ ఎన్నికయ్యారు. హనుమకొండలోని ఆర్టీసీ వరంగల్ రీజియన్ కార్యాలయంలో గురువారం జరిగిన బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశంలో జయప్రకాశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో వరంగల్ రీజియన్ చీఫ్ అడ్వైజర్ ఎంఎస్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు, కార్యదర్శి మాదారపు సాంబయ్య, నాన్ ఆపరేషన్ కార్యదర్శి ఏరుకొండ ప్రవళిక పాల్గొన్నారు.

మండల పశువైద్యాధికారిగా మాళవిక



హసన్‌పర్తి: హసన్‌పర్తి మండల పశువైద్యాధికారి టి.మాళవిక గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన క్రాంతికుమార్‌ను భీమదేవరపల్లి మాణిక్యపురానికి బదిలీ చేశారు. మాణిక్యపురం పశువైద్యాధికారిగా పనిచేస్తున్న మాళవికను హసన్‌పర్తికి బదిలీ చేశారు. ఇటీవల 'వసూల్ రాజా' అనే శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టి చర్య తీసుకున్నారు. ఈ సందర్భంగా మాళవికకు వీఎల్‌ఓ సురేష్, ఎల్ఎస్ఏ అబ్దుల్ నబి, ఓఎస్ సాదిక్, రాహుల్ శుభాకాంక్షలు తెలిపారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ



మడికొండ: డ్రాయింగ్ లోయర్ గ్రేడ్‌లో సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేసి పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి అభినందించారు. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు పదాల రాజేందర్‌ను సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ వీరాచారి వెంకన్న, టెన్సింగ్, శ్రీను, శ్రీనివాస్, వీరస్వామి, జ్యోతి, స్వాతి, భావన, హారతి, రోజారాణి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో చేటు

ఖిలా వరంగల్: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని రంగశాయిపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాస్ సూచించారు. వరంగల్ రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ఎస్), మాదక ద్రవ్య నిరోధక కమిటీ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, నాగ పరమేశ్వర చారి, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలత, పీఎల్ఎస్ మూర్తి, పరమేష్, శ్రీధర్, శైలజ, సుస్మిత, రాజన్న, రమేష్, కృష్ణవేణి, సమీనా, గీత, షరీఫ్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి అభివృద్ధి కమిటీ ఎన్నిక



కుమారస్వామి



జన్ను కిషన్

హసన్‌పర్తి: హసన్‌పర్తి అభివృద్ధి కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాజీ ఎంపీటీసీ, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి, కన్వీనర్‌గా పెద్దమ్మ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జన్ను కిషన్, గౌరవ అధ్యక్షుడిగా కార్పొరేటర్ శివకుమార్, గౌరవ సలహాదారుడిగా అనుమాండ్ల విద్యాసాగర్, కోకన్వీనర్‌గా దీకొండ భిక్షపతి, రమేష్, ఉపాధ్యక్షులుగా దాడి రాజు, నల్ల కిరణ్, పెద్దమ్మ క్రాంతి, మానుపాటి రమేష్, గోపరాజు కుమారస్వామి, పోతరాజు మధుకర్, కోశాధికారిగా జనగాని ప్రశాంత్ గౌడ్, ఉపకోశాధికారిగా మేకల హరిశంకర్, మీడియా ఇన్‌చార్జ్‌గా చిరంజీవి, కార్యదర్శులుగా వేల్పుల సాయికుమార్, శీలం వంశీ, సంయుక్త కార్యదర్శులుగా పెద్దమ్మ ప్రశాంత్, తిరుపతిరెడ్డితో పాటు తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

సన్న బియ్యంలో కేంద్రం వాటా

కాజీపేట అర్బన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం సహకారంతోనే సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకుడు రామిండ్ల బాబురావు తెలిపారు. 31వ డివిజన్ న్యూశాయంపేటలోని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆయన పంపిణీ చేశారు.

నెలరోజులైనా పట్టింపులేదు

- మూలకుపడిన పాల శుద్ధీకరణ యంత్రం
- మరమ్మతు చేయించేందుకు మీనమేషాలు
- హైదరాబాద్ నుంచి ఉమ్మడి జిల్లాకు పాల ప్యాకెట్ల సరఫరా
- విజయ డెయిరీ అధికారుల నిర్లక్ష్యం



విజయ డెయిరీ వరంగల్ ప్రాసెసింగ్ యూనిట్

హన్మకొండ చౌరస్తా: ప్రభుత్వరంగ సంస్థ విజయ డెయిరీ వరంగల్ యూనిట్ నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం సుస్పష్టమవుతోంది. పాడి రైతుల నుంచి సేకరించిన పాలను శుద్ధి చేసే యంత్రం (హోమోజినైజర్) పాడై నెల కావస్తున్నా మరమ్మతు చేయించేందుకు అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

నెల రోజులు గడుస్తున్నా..

పాలను శుద్ధి చేసి, ప్యాకింగ్ చేసి వరంగల్ పరిధిలోని వినియోగదారులకు పాల ప్యాకెట్లను సరఫరా చేయాల్సిన అధికారులు.. తమకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. నెల రోజుల క్రితం పాడైన హోమోజినైజర్‌ను మరమ్మతు చేయించాల్సింది పోయి రోజూ హైదరాబాద్ నుంచి పాల ప్యాకెట్లను దిగుమతి చేసుకుంటున్నారు. తద్వారా పాల నాణ్యతలో తేడా ఉందంటూ పలువురు వినియోగదారులు హనుమకొండ ములుగు రోడ్డు సమీపంలోని విజయ డెయిరీ వరంగల్ యూనిట్‌లోని అధికారులు, సిబ్బందికి నేరుగా ఫిర్యాదు చేస్తున్నారు. పదిహేను రోజుల క్రితం ములుగు రోడ్డు సమీపంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రం విద్యార్థులకు సరఫరా చేసిన పాలు వాసన వస్తున్నాయంటూ ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

స్పందించని డిప్యూటీ డైరెక్టర్

నెల రోజులుగా హైదరాబాద్ నుంచి వరంగల్‌కు పాల ప్యాకెట్లను దిగుమతి చేసుకోవడం, హోమోజినైజర్ పాడైన అంశంపై వివరణ కోసం విజయ డెయిరీ వరంగల్ యూనిట్ డిప్యూటీ డైరెక్టర్ శ్రవణ్‌కుమార్‌కు ఐదారు రోజులుగా వరుసగా 'సాక్షి' ఫోన్ చేస్తున్నా స్పందించకపోవడం గమనార్హం.

అధికారుల నిర్లక్ష్యం

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో (జనగామ మినహా) 3,570 మంది పాడి రైతులు విజయ డెయిరీకి ప్రతిరోజూ 9,500 లీటర్ల పాలు పోస్తున్నారు. పాడి రైతుల నుంచి సేకరించిన పాలను ప్రాసెసింగ్, ప్యాకింగ్ చేసి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకెళ్తుంటారు. ఇలా ప్రతిరోజూ సేకరించిన పాలను శుద్ధి చేసే మిషనరీ (హోమోజినైజర్) మార్చి మొదటి వారంలో మొరాయించింది. వెంటనే బాగుచేయించాల్సిన అధికారులు హైదరాబాద్ నుంచి పాలు దిగుమతి చేసుకోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని పాడిరైతులు చెబుతున్నారు. గతంలో (2023)లో నగరంలో కురిసిన భారీ వర్షాలకు డెయిరీ ప్రాసెసింగ్ యూనిట్ మొత్తం వరద నీటిలో మునిగిపోయింది. యంత్రాలు పూర్తిగా తడవడంతో యుద్ధ ప్రాతిపదికన మూడు రోజుల్లో అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే, అందుకు విరుద్ధంగా ఇప్పుడు సాధారణ మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు నెల రోజులు గడుస్తున్నా రిపేర్ చేయించకుండా నిమ్మకుండడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సన్నగిల్లుతున్న ప్రజల నమ్మకం

హోమోజినైజర్ పాడవడంతో రోజూ పాడి రైతుల నుంచి సేకరించిన పాలను హైదరాబాద్‌కు పంపించి, అక్కడి నుంచి జిల్లాకు సుమారు 10వేల లీటర్ల పాలను దిగుమతి చేసుకుంటున్నారు. తద్వారా వ్యాన్ ట్రాన్స్‌పోర్ట్‌కు రోజుకు రూ.10వేల ఖర్చుతో పాటు డెయిరీ ప్రాసెసింగ్ యూనిట్‌లో పనిచేసే ఉద్యోగులకు ఖాళీగా ఉంచుతూ వేతనం చెల్లించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. లక్షల రూపాయల నష్టాన్ని డెయిరీకి తెచ్చిపెట్టడం, విజయ డెయిరీపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తున్నారంటూ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య



కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హన్మకొండ: నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని వరంగల్ అర్బన్ జెడ్పీ మాజీ చైర్మన్ డాక్టర్ ఎం.సుధీర్‌కుమార్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య జయంతిని గురువారం జరుపుకున్నారు. ముందుగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమురయ్య బలిదానం.. తెలంగాణ సాయుధ పోరాటానికి పురుడు పోసిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు నయీమొద్దీన్, సల్వాజీ రవీందర్ రావు, తుమ్మ ఆనంద్, మూడిక రాజు యాదవ్ (పెద్ది రాజు), కోటేశ్వర్ రావు, పైండ్ల రాజ్ కుమార్, దేవమ్మ, రఘు, ఖలీల్, యాదగిరి పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం



అర్చకులకు వస్త్రాలు అందజేస్తున్న కార్పొరేటర్

మడికొండ: మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి నవరాత్రోత్సవాలు అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మంత్రపుష్పం, సాయంత్రం మహాముని (గురు) పూజ, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు. శివాలయ, రామాలయ కార్యనిర్వహణాధికారి కె.శేషుభారతి, అర్చకులు రామాచారి, విష్ణువర్ధన చార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి నవ రాత్రోత్సవాల్లో భాగంగా స్వామివార్లకు 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధిక, నరోత్తం రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, అర్చకులకు దీక్ష వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీరాజరాజేశ్వర సేవా సమితి భక్త బృందం సభ్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు

ఖిలా వరంగల్: పుష్కరకాల కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సీతారామ కల్యాణాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. మైసూర్ దత్త పీఠం, ఉత్తరాధికారి విజయానంద తీర్థ స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు నిర్వహించారు. అంతకుముందు వేద పండితులు యాగశాల ప్రవేశం చేసి శాస్త్రోక్తంగా గణపతి హోమం నిర్వహించారు. కార్యక్రమంలో వడ్నాల మల్లయ్య మంచాల కృష్ణమూర్తి, చింతం యాదగిరి, శ్రీరాం రాజేష్, బత్తుల నవీన్, ఆడెపు శ్యామ్, బుదారపు భాస్కర్, సుధాకర్, రాజమౌళి, నరసింహమూర్తి, దశరథం, సత్యనారాయణ, భిక్షపతి, రావికంటి అశోక్, అనిల్ పాల్గొన్నారు.

6న టీటీడీ మండపంలో కల్యాణం



బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న రఘువీర్, తదితరులు

హన్మకొండ కల్చరల్: శ్రీరామ నవమిని పురస్కరించుకుని హనుమకొండ లష్కర్‌బజార్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానంలోని కల్యాణ మండపంలో ఈనెల 6వ తేదీన ఉదయం 10గంటలకు సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు కల్యాణ మండపం ఇన్‌చార్జ్ కనపర్తి రఘువీర్ తెలిపారు. ఈమేరకు టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో ప్రచార బ్యానర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘువీర్ మాట్లాడుతూ మొదటిసారిగా కల్యాణ మండపంలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించనున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో టీటీడీ డీపీపీ జిల్లా బాధ్యులు రామిరెడ్డి కృష్ణమూర్తి, శ్యామల అశోక్‌కుమార్, శ్రీకాంత్ కుమార్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను నమ్మొద్దు

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్



సమావేశంలో మాట్లాడుతున్న సాగర్

హన్మకొండ: గచ్చిబౌలి కంచె భూములపై బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.సాగర్ సూచించారు. ఎన్జీవోస్ కాలనీలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన కోసం గచ్చిబౌలిలోని కంచె స్థలాన్ని టీజీఐఐసీకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తే తమకు ఉనికిలేకుండా పోతుందనే భయంతో బీఆర్ఎస్, బీజేపీలు కుట్ర పూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.లక్ష కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కోసం 20 లక్షల వృక్షాలు నిరికివేసినప్పుడు ఈ పర్యావణం ఆ పార్టీ నేతలకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు శివసాని అరవింద్, కార్తీక్ సింగ్ ఠాగూర్ పాల్గొన్నారు.

'డ్రంకెన్ డ్రైవ్'లో ఐదుగురికి జైలు

కాజీపేట / వరంగల్ క్రైం: కాజీపేట పట్టణంలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 21 మందిలో నలుగురికి రెండు రోజులు, ఒకరికి ఒకరోజు జైలు శిక్ష, 16 మందికి రూ.20,600ల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఫాతిమా చిన్నప్ప తీర్పునిచ్చారు. స్థానిక ట్రాఫిక్ సీఐ నాగబాబు కథనం ప్రకారం మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో చిన్న రేణుబాబు, రాచుటి బాలచంద్రుడు, భూక్య కొమురెల్లి, సల్ల రాజేష్‌కు రెండు రోజులు, వేముగంటి రవీందర్‌కు ఒకరోజు జైలు శిక్షను న్యాయమూర్తి ఖరారు చేశారు. వారిని పరకాల సబ్ జైలుకు పంపించినట్లు సీఐ వివరించారు.

పేకాడుతున్న ఆరుగురి అరెస్ట్

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ విద్యానగర్ కాలనీలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.21,360, ఐదు సెల్‌ఫోన్లు, స్కోర్ షీట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఈమేరకు షేక్ సమీర్, తోట నవీన్, జావిద్, సలీమ్, షుక్రుద్దీన్, గౌస్‌ను కాజీపేట పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసినట్లు వివరించారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ సార్ల రాజుతో పాటు సిబ్బంది సురేష్, సురేందర్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

భూములు అమ్మే ఆలోచనను విరమించుకోవాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

ఖిలా వరంగల్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మే ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. వరంగల్ శంభునిపేట వద్ద పార్టీ రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులను మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించి, అనంతరం సొంత పూచీకత్తుపై సాయంత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వలదాస్ దుర్గయ్య, ధర్మారపు సాంబమూర్తి, మంజుల, ఉదయ శ్రీ, మల్లయ్య, స్వాతి, షమీనా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిర్బంధ, నిరంకుశ పాలన



అరెస్టయిన నాయకులకు సంఘీభావం తెలుపుతున్న వినయ్‌భాస్కర్, నాయకులు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్

హన్మకొండ / కేయూ క్యాంపస్: రాష్ట్రంలో నడిచేది ప్రజా పాలన కాదని నిర్బంధ, నిరంకుశ తరహా పాలన అని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ఆరోపించారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులను అరెస్టు చేసి సుబేదారి పోలీసు స్టేషన్‌కు తరలించగా పోలీసు స్టేషన్‌కు వినయ్‌భాస్కర్ చేరుకుని వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అక్రమ అరెస్ట్‌ను ఖండించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి ప్రభుత్వం వెళ్లొద్దని సూచించారు. పర్యావరణాన్ని, యూనివర్సిటీ అస్థిత్వాన్ని దెబ్బతీయొద్దన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూముల వేలాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



రంగనాథ్ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, తదితరులు

హసన్‌పర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి అన్నారు. హసన్‌పర్తి మండలం ముచ్చర్లలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన గోవిందం రంగనాథ్ సన్మాన సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా రంగనాథ్ దంపతులను సన్మానించారు. అనంతరం శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీచర్ల పెండింగ్ వేతనాల విడుదలకు ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాజిరెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, మండల అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ స్వప్న, రెడ్డి సంఘం అధ్యక్షుడు ఇంద్రాసేనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, స్థానికులు రాజేష్, శ్రీధర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి

హన్మకొండ: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొనడంతో పాటు, ఉద్యమ వార్తలను ప్రజల ముందుంచి, రాష్ట్ర సాధనలో భాగస్వాములైన తెలంగాణ జర్నలిస్టులను తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ జర్నలిస్టులుగా గుర్తించి అన్ని రకాలుగా ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బైరాగి కోరారు. తెలంగాణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13 హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం వాల్‌పోస్టర్లను హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద తెలంగాణ డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంపెల్లి ముత్తేష్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు.

దంపింగ్ యార్డుకు వాహనాలు రాకుండా నిలిపివేయాలి

మడికొండ: మడికొండలోని డంపింగ్ యార్డుకు చెత్తతో వచ్చే గ్రేటర్ వరంగల్ 66 డివిజన్లకు చెందిన వాహనాలను 7వ తేదీ నుంచి నిలిపి వేయాలని అఖిలపక్షం నాయకులు కోరారు. ఈమేరకు మడికొండ ఇన్‌స్పెక్టర్ కిషన్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికరెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దం మహేందర్, బీఆర్ఎస్ నాయకులు రాసమల్ల వెంకటస్వామి, అరూరి తిరుపతి, పరావస్తు రఘుబాబు పాల్గొన్నారు.


క్రీడలతో క్రమశిక్షణ పెంపొందుతుంది

హసన్‌పర్తి: క్రీడలతో క్రమశిక్షణ పెంపొందుతోందని అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు విద్యాధర్ అన్నారు. కిట్స్ కళాశాలలో 36వ వార్షిక క్రీడా వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన నాగరికత నుంచి క్రీడలు.. మానవ సంస్కృతి చరిత్రలో భాగంగా పేర్కొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల కిట్స్ కళాశాల చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందుతోందన్నారు. 2024 – 2025వ సంవత్సరానికి ప్రొఫెసర్ పింగిలి రమేష్‌రెడ్డి ఫర్ బెస్ట్ స్పోర్ట్స్ పర్సన్ అవార్డు సీఎస్ఈ విద్యార్థి రోషన్‌కు దక్కింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, కళాశాల కోశాధికారి నారాయణరెడ్డి, ఏట డాక్టర్ రమేష్‌రెడ్డి, పీడీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కోమల్ రెడ్డి, డాక్టర్ ప్రభాకరాచారి పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయంలో లక్ష పుష్పార్చన

కాజీపేట: శ్రీరామ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని జూబ్లీ మార్కెట్ ఆవరణలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో దేవతామూర్తులకు లక్ష పుష్పార్చన వేడుకలను గురువారం నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు జాగర్లపూడి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో పలువురు భక్తులు పుష్పార్చన చేశారు. అనంతరం 15 మంది దంపతులు శ్రీరామ హోమం నిర్వహించారు.

సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలి



ఖిలా వరంగల్: యువత సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని యూత్ ఫర్ సేవా సంస్థ చీఫ్ మెంబర్ వెంకటేష్ మూర్తి, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ డాక్టర్ తాళ్ల వరుణ్ సూచించారు. వరంగల్ ఉర్సు బైపాస్ రోడ్డులోని తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో యూత్ ఫర్ సేవా కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర రావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్‌కు యువతే గొప్పశక్తిగా మారాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రామన్నపేట / ఖిలా వరంగల్: వివిధ అనారోగ్య కారణాల వల్ల ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న పేదలకు వైద్య ఖర్చుల సహాయ నిమిత్తం 14 మంది లబ్ధిదారులకు రూ.7 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గురువారం అందజేశారు. కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష, నాయకులు శ్రీమాన్, గోరంటల రాజు, బిల్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

కాజీపేట రూరల్: జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను కాజీపేట బాపూజీనగర్‌లో కాంగ్రెస్ నాయకులు గురువారం చేపట్టారు. కార్యక్రమంలో షేక్ అజ్గర్, ఇప్ప శ్రీకాంత్, మానస మధు, మైసారపు సిరిల్ లారెన్స్, కొమురవెల్లి రమేష్, బబ్లూ, నాగరాజు, శోభనబోయిన భిక్షపతి, దార్ల రాజ్‌కుమార్, సల్లూరి నాగేష్, బిడారి రాజేందర్, కాంపెల్లి లక్ష్మణ్, దుప్పటి శరత్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

వరంగల్ చౌరస్తా: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జ్, బీజేవైఎం నాయకులపై పోలీసుల తీరును నిరసిస్తూ వరంగల్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీజేవైఎం, బీజేపీ నాయకులు గురువారం దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, వరంగల్ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు భరతవీర్ యాదవ్, నాయకులు కుసుమ సతీష్ బాబు, బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, ఎలగందుల శ్రావణ్, ఎరుకుల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, ప్రణయ్, రాళ్లబండ మున్నా, వినయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల నాయకుల అరెస్ట్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని వివిధ విద్యార్థి సంఘాల నాయకులను కేయూ పోలీసులు బుధవారం అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. హెచ్‌సీయూ భూములను వేలం వేయవద్దని పలు వామపక్ష సంఘాలు చలో సెక్రటేరియట్ పిలుపు మేరకు వారిని అదుపులోకి తీసుకున్నారు.

వాటర్ ట్రాలీ ఆటోను ఢీకొట్టిన టిప్పర్

ఖిలా వరంగల్: వాటర్ ట్రాలీ ఆటోను టిప్పర్ ఢీకొట్టడంతో వాటర్ క్యాన్లు రోడ్డుపై ఎగిరిపడగా, డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ ఘటన వరంగల్ ఉర్సు గుట్ట సమీపంలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. వరంగల్ ఆర్టీఏ జంక్షన్ నుంచి ఉర్సు గుట్ట వైపు బయల్దేరిన వాటర్ క్యాన్లు సరఫరా చేసి ట్రాలీ ఆటోను రేగడి మట్టి తరలించే టిప్పర్ ఢీకొట్టింది. వాహనదారులు వెంబడించి డ్రైవర్‌ను పట్టుకుని మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.

సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ



ఎల్లయ్య దంపతులను సన్మానిస్తున్న వీసీ, తదితరులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి గత నెలాఖరున ఉద్యోగ విరమణ పొందిన నాగబెల్లి ఎల్లయ్యను క్యాంపస్‌లోని సెనెట్ హాల్‌లో వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, ఉద్యోగులు బుధవారం రాత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ కోల శంకర్, ఉద్యోగ సంఘాల బాధ్యులు వల్లాల తిరుపతి, విష్ణువర్ధన్, శాగంటి శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు చొక్కారావు, రావు నారాయణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీసు అధికారులకు సన్మానం



వరంగల్ క్రైం: వరంగల్ కమిషనరేట్‌లో దీర్ఘకాలంగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సైలు జనార్దన్, ప్రేమలతను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ గురువారం సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రిటైర్డ్ పోలీస్ అధికారుల సేవలు నేటితరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్‌కుమార్, ఏఓ రామకృష్ణ, సూపరింటెండెంట్ రమాదేవి, ఆర్ఐ సతీష్, తదితరులు పాల్గొన్నారు.